క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



సంజన

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని మైత్రి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని సంజన అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఉప్పుల నర్సింహారావు, ప్రిన్సిపల్ ఉప్పల సైదులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్ 9, 10, 12, 14 విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన సంజన 400 మీటర్ల పరుగు పందెం, లాంగ్‌జంప్‌లో మొదటి స్థానం సాధించిందని తెలియజేశారు. ఈ నెల 10న భద్రాచలంలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఆమె పాల్గొంటుందని పేర్కొన్నారు. అలాగే మరో విద్యార్థి కూడా ద్వితీయ స్థానం సాధించినట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని పీఈటీ అంజయ్య, పాఠశాల యాజమాన్యం అభినందించారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్ఐ యాకుబ్

సూర్యాపేటటౌన్ : విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పట్టణ ఎస్ఐ యాకుబ్, షీ టీం ఏఎస్ఐ పాండునాయక్ అన్నారు. షీ టీమ్స్, సైబర్ నేరాలపై మంగళవారం జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సెల్‌ఫోన్ వాడటం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు పలు అంశాలపై ఆటపాటలతో వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ యాకుబ్, హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి, శివరామ్, పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ తదితరులు పాల్గొన్నారు.

కళావేదిక జిల్లా అధ్యక్షుడిగా ఎర్ర అనుదీప్



నాగారం : తెలంగాణ రాష్ట్ర కళావేదిక జిల్లా అధ్యక్షుడిగా నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన ఎర్ర అనుదీప్ మంగళవారం నియమితులయ్యారు. అనుదీప్‌కు తెలంగాణ రాష్ట్ర కళావేదిక అధ్యక్షుడు నకిరేకంటి కిరణ్‌కుమార్ నియామకపత్రాన్ని అందజేశారు.

అంబేద్కర్ విగ్రహ సందర్శన

పెన్‌పహాడ్ : ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ మహా విగ్రహాన్ని అంబేద్కర్ సేవా సమితి సభ్యులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంటరానితనాన్ని రూపుమాపి, భారతదేశం వివిధ సంస్కృతులకు నిలయమని చాటిచెప్పిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మెంతుల సంజీవ, రణపంగ దుర్గయ్య, రవీందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నేడు చెక్కుల పంపిణీ

అర్వపల్లి : మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు బుధవారం స్థానిక శ్రీరామ ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే మందుల సామేల్ చేతుల మీదుగా కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్యాణ లక్ష్మి పథకం మంజూరైన లబ్ధిదారులు సకాలంలో హాజరై చెక్కులు పొందాలని కోరారు.

'డబుల్' ఇళ్ల కోసం ఎదురుచూపు

- ఏపూరులో డబుల్ బెడ్‌రూం ఇళ్లకు ఆరు నెలల క్రితం పూర్తయిన లబ్ధిదారుల ఎంపిక
- ఇళ్ల మంజూరు పట్టాల పంపిణీలో తీవ్ర జాప్యం
- ఈలోగా కొత్త ప్రభుత్వం ఏర్పడడంతో అయోమయంలో లబ్ధిదారులు



ఆత్మకూరు రైతువేదికలో లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న అధికారులు (ఫైల్)

ఆత్మకూర్ (ఎస్) : మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి దత్తత గ్రామమైన ఏపూరులో డబుల్‌బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తయి 6 నెలల గడుస్తున్నా నేటికీ ఇళ్ల పట్టాలు అందలేదు. దీంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మండల పరిధిలోని ఏపూరు, క్రిష్ణ సముద్రం గ్రామాల్లో డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలను 7, 8 సంవత్సరాల క్రితం ప్రారంభించింది. కాగా క్రిష్ణసముద్రంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తికావడం, ప్రభుత్వం ఇళ్ల పంపిణీ నిర్వహించకపోవడంతో లబ్ధిదారులే ఇళ్లకు చేరారు. అలాగే ఏపూరు గ్రామంలో 65 డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు చేపట్టినా నేటికీ పూర్తి స్థాయిలో పనులు కాలేదు. అయినప్పటికీ ఎన్నికల ముందు ఏపూరులోని ఇళ్ల పంపిణీకి గత సంవత్సరం సెప్టెంబర్ 7న మండల కేంద్రంలో అధికారులు డ్రా నిర్వహించి లబ్ధిదారులను ఎంపికచేశారు.

65 ఇళ్లకు 275 మంది దరఖాస్తు..

మండల పరిధిలోని ఏపూరులో 65 డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మించగా అధికారులు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు కోరారు. దీంతో 275 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో నుంచి 148 మందిని అర్హులుగా గుర్తించినప్పటికీ అధికారులు 50 ఇళ్లకు మాత్రమే లబ్ధిదారులను ఎంపిక చేశారు. మిగతా 15 ఇళ్లకు మరమ్మతులు చేయాల్సి ఉందని లక్కీ డ్రా తీయకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. 50 ఇళ్లకు డ్రా తీసి 6 నెలలు గడుస్తున్నా నేటికీ లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందలేదు. లబ్ధిదారుల ఎంపిక అనంతరం ప్రభుత్వం మారడంతో నాటి లబ్ధిదారులకే ఇళ్ల పట్టాలు ఇస్తారా లేదా కొత్తగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారా అని ఆయా గ్రామాల ప్రజలు అయోమయంలో ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇళ్ల మంజూరు పట్టాలు ఇవ్వాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఆరు నెలలు అవుతోంది..



ఏపూరులో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి 8 సంవత్సరాలు కావస్తుంది. నాటి నుంచి ఇళ్ల కోసం గ్రామంలోని పేదలు ఎదురుచూస్తున్నారు. చివరకు 6 నెలల క్రితం డ్రా తీసి లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఆ తర్వాత ఇళ్ల పట్టాలు ఇవ్వలేదు. వెంటనే లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పట్టాలు అందించాలి.

– నవిలే లింగరాజు, లబ్ధిదారుడు

ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నాం



ఇల్లు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎప్పుడిస్తారో అని ఎదురుచూస్తున్నాం. ఇళ్ల కోసం డ్రా తీసి 6 నెలలు అవుతోంది. ప్రభుత్వం స్పందించి వెంటనే ఇళ్ల మంజూరు పట్టాలు అందించాలి.

– నవిలే మాధవి, లబ్ధిదారురాలు

8 ఏళ్లుగా ఎదురుచూస్తున్నాం



డబుల్‌బెడ్ రూం ఇళ్లు మాకు కలగానే మారుతున్నాయి. దాదాపు 8 సంవత్సరాల నుంచి ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నాం. ఎంపిక చేసిన ప్రకారం ఇళ్లను లబ్ధిదారులకు అందించాలి.

– నవిలే సరిత, లబ్ధిదారురాలు

శరవేగంగా 'పేట' మున్సిపాలిటీ అభివృద్ధి



సూర్యాపేటలో మహాప్రస్థానాన్ని పరిశీలిస్తున్న షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

సూర్యాపేట : సూర్యాపేట మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూరి నరేందర్ అన్నారు. మంగళవారం షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో కమిషనర్, కౌన్సిలర్ల బృందం సూర్యాపేటలో పర్యటించింది. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వ్యర్థాలను వేరు చేసి ఇటుకలు, కంపోస్టు ఎరువుల తయారీతో మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చుకోవడం అభినందనీయమన్నారు. బాలెంల సమీపంలోని డంపింగ్ యార్డ్‌లో చెత్త, వ్యర్థాలను వేరుచేసే విధానం తెలుసుకున్నారు. జమునానగర్‌లో ఉన్న ఘనవ్యర్థాల ప్లాంట్‌ను సందర్శించి అక్కడ పొడిచెత్త, ప్లాస్టిక్ మ్యాట్‌లను తయారుచేసే విధానాన్ని, కంపోస్టు ఎరువుల తయారీని పరిశీలించారు. మినీ ట్యాంక్‌బండ్ పక్కనే ఉన్న మహాప్రస్థానాన్ని సందర్శించారు. జమ్మిగడ్డలో అండర్ గ్రౌండ్ ద్వారా వచ్చే డ్రెయినేజీ నీటిని శుద్ధి చేసే ఎస్టీపీ ప్లాంట్‌ను సందర్శించారు. కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, షాద్‌నగర్ మున్సిపల్ కమిషనర్ చామ వెంకన్న, సూర్యాపేట మున్సిపాలిటీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, సతీష్, ఆర్ఐ శివరాం రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఎస్ఎస్ ఆర్ ప్రసాద్, ఇన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలకు భూమి కేటాయించాలని వినతి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడ శివారు ప్రభుత్వ భూముల్లో అక్రమంగా రెడ్డి కమ్యూనిటీ హాల్, ఐటీ హబ్‌లకు కేటాయించిన స్థలాన్ని రద్దు చేసి పేదల ఇళ్ల స్థలాలకు పంచాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ కోరారు. మంగళవారం కలెక్టరేట్ ఏఓ సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఇళ్ల స్థలాల కోసం గత ప్రభుత్వంపై ఎన్నో పోరాటాలు చేశామని తెలిపారు. చివరకు పేదలు వేసుకున్న గుడిసెలు తొలగించి అక్రమ కేసులు పెట్టారని అన్నారు. ప్రభుత్వ భూమిని బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేసి.. 58, 59 జీఓలలో పట్టాలు చేయించి, తిరిగి అమాయక పేదలకు అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేసిన భూమిని వెలికి తీసి ఐటీ హబ్‌కి కేటాయించాలని కోరారు. పేదలకు ఇళ్ల స్థలాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకుడు పేర్ల నాగయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, పార్టీ డివిజన్ నాయకులు ఎస్‌కే. సయ్యద్, వీరబోయిన రమేష్, పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు సురం రేణుక, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీల సంఘం నూతన కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

భానుపురి : సూర్యాపేట పట్టణంలోని మార్కెట్ యార్డులో మంగళవారం హమాలీల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నూకల మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎలుగూరి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా రేగటి సందీప్ గౌడ్, సహాయ కార్యదర్శిగా పాదిల లింగస్వామి, కోశాధికారిగా అరిగే శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నీరుడు వెంకటరత్నంతో పాటు కార్యవర్గ సభ్యులుగా షేక్ ఇమామ్, నీలం ఆంజనేయులు, బండపల్లి నరేష్, కాంచని శంకర్, రేగటి నరేష్, కోల రాంబాబు, అయితగోని జనార్దన్, రేగటి మధులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంపటి గురూజీ మాట్లాడుతూ కొత్త కమిటీ సభ్యులు పాత కమిటీతో సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సంఘం కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

భారత్ బంద్ పోస్టర్ ఆవిష్కరణ

నూతనకల్లు : అఖిల భారత కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 16న దేశవ్యాప్తంగా నిర్వహించే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేసోజు మధు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు మూరగుండ్ల మధు, సంజీవ, రవి, వెంకన్న, సైదులు, సర్గయ్య, వీరబాబు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

65క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత



పోలీసులు స్వాధీనం చేసుకున్న లారీ, ఆటో

నూతనకల్లు : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నల్లబెల్లం తరలిస్తున్న లారీ, ఆటోలను పోలీసులు పట్టుకొని ఆరుగురిపై కేసు నమోదు చేశారు. ఈ సంఘటన మంగళవారం బిక్కుమల్ల గ్రామ శివారులో చోటుచేసుంది. ఎస్ఐ సీహెచ్ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. పాత సూర్యాపేటకు చెందిన సుంకరబోయిన లింగయ్య మరికొంత మందితో కలిసి అక్రమంగా నల్లబెల్లం, పట్టికను అమ్ముతూ గ్రామాల్లో సారాయి తయారీకి దోహదపడుతున్నారు. గ్రామాలకు బెల్లం సరఫరా చేయడం కోసం ఏపీ 29టీఏ 7759 నంబర్ లారీలో బెల్లం పటికను తీసుకొచ్చి బిక్కుమల్ల గ్రామ శివారులో గ్రామాలకు ఆటోల్లో తరలిస్తుండగా పోలీసులు దాడి చేశారు. లారీతో పాటు టీఎస్03యూఏ9035 నంబర్‌గల ఆటోలో 65 క్వింటాళ్ల బెల్లం, 10 కేజీల పటిక స్వాధీనం చేసుకున్నారు. బెల్లం, పటికతోపాటు లారీ, ఆటోను సీజ్ చేసి లింగయ్యతోపాటు గుండా శ్రీనివాస్, పగ్గాల తిరుపతి, పాతులోతు రెడ్యా, పాతులోతు శ్రీకాంత్, పాతులోతు పంతుల్యాపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పథకాల్లో వికలాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలి



మాట్లాడుతున్న వీహెచ్‌పీఎస్ నాయకులు

ఆత్మకూర్(ఎస్) : ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీ పథకాల్లో వికలాంగులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకుడు తిప్పర్తి భిక్షం డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని మక్తాకొత్తగూడెంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలతో పాటు వికలాంగ పురుషులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని అన్నారు. వికలాంగులందరికీ రూ.6 వేల పింఛన్ అందించాలని కోరారు. గృహజ్యోతి పథకంలో వికలాంగులకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట వెంకన్న, తిప్పర్తి పెద భిక్షం, హేమలత, కోట లింగమ్మ, చిలకమ్మ, ఎల్లమ్మ, వినోద, రాములమ్మ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బాల్క సుమన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి



తిరుమలగిరిలో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు



నూతనకల్లులో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

తిరుమలగిరి : సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం తిరుమలగిరిలో బాల్క సుమన్ చిత్ర పటానికి చెప్పుల దండ వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు పేరాల వీరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జిమ్మిలాల్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, అశోక్‌రెడ్డి, సుంకరి జనార్దన్, రవీందర్‌రెడ్డి, బత్తుల శ్రీను, యాదవరెడ్డి, లింగయ్య, రాపాక సోమేష్, వంశీ, దాచేపల్లి వెంకన్న, రామ్మూర్తి, భాస్కర్, రాము గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడంపై మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం అర్వపల్లిలో నిరసన తెలిపారు. సుమన్‌పై చర్య తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మహేందర్ నాథ్‌కు ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, మేకల రాంబాబు, బింగి శ్రీకాంత్, నరేష్, నవీన్, దిర్శనపు కృష్ణమూర్తి, కె.మల్లయ్య, విక్రం, ఖాజ, సందీప్, యాదగిరి, సమ్మయ్య, కిరణ్, మనోహర్, సంపత్, అనిల్, కుమార్, మహేష్, నరేష్, రాంబాబు, సాయి, శ్రీకాంత్, మధు, రవి తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ డిమాండ్ చేశారు. బాల్క సుమన్‌పై చర్యలు తీసుకోవాలని మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమలప్రగడ కిషన్‌రావు, పెండెం రాంమూర్తి, బీఎస్, అజయ్, రాంబాబు, అనిల్, సుధాకర్, ఎండీ అబ్దుల్, హుస్సేన్, రాములు, నవీన్, సైదులు, సిద్ధిక్, నాగరాజు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సీఎం రేవంత్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు తగవని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దూపహాడ్‌లో సూర్యాపేట–గరిడేపల్లి ప్రధాన రహదారిపై బాల్క సుమన్ చిత్రపటానికి చెప్పుల దండలు వేసి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డి కేశవులు, దొంగరి సైదులు, పిన్నాని సందీప్, బిట్టు కోటేశ్వర్‌రావు, మేకల మధుసూదన్, రామకృష్ణ, మధుసూదన చారి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్లు : సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలోని సూర్యాపేట–దంతాలపల్లి ప్రధాన రహదారిపై మంగళవారం బాల్క సుమన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పశుల అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, మహేశ్వరం చంద్రకళ, పన్నాల రమామల్లారెడ్డి, గుగులోతు కృష్ణ, తొన్కునూరి సైదులు, కిరణ్, శ్రీకాంత్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : దుపహాడ్‌లో దిష్టిబొమ్మ దహనం..

మద్దిరాల : సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను అరెస్టు చేయాలని కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు మామునూరి ఉపేందర్ అన్నారు. బాల్క సుమన్‌ను అరెస్టు చేయాలని మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాక అమృతమల్లు, ఉబ్బని రఘుపతి, కోడి కుమార్ యాదవ్, శ్యామ్, వీరన్న, వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో ఎస్ఐకి ఫిర్యాదు చేస్తున్న నాయకులు




తుంగతుర్తి పోలీస్‌స్టేషన్‌లో..



మద్దిరాల పోలీస్ స్టేషన్‌లో..

8న వ్యవసాయ కార్మిక సంఘం వర్క్‌షాపు



నూతనకల్ : మాట్లాడుతున్న రాములు

నూతనకల్ : ఈ నెల 8న మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాపును విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముల్కలపల్లి రాములు, మట్టిపెల్లి సైదులు కోరారు. మంగళవారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో నిర్వహించిన సంఘం సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లా వర్క్ షాపునకు వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యాదర్శి పులుసు సత్యం, కందాల శంకర్‌రెడ్డి, వెంకటముత్యం, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవ పాల్గొన్నారు.

తుంగతుర్తి : నూతనకల్ మండల కేంద్రంలో ఈ నెల 8న జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి వర్క్‌షాపును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం, సీఐటీయూ జిల్లా నాయకులు బుర్ర శ్రీను, ముత్తయ్య పాల్గొన్నారు.

ఆగని ఇసుక అక్రమ రవాణా



తాటిపాముల గ్రామంలో బిక్కేరు వాగు నుంచి ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్

తిరుమలగిరి : మండల పరిధిలోని తాటిపాముల శివారు బిక్కేరు వాగు నుంచి అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగిస్తున్నారు. ప్రభుత్వ అవసరాల కోసం, ఇంటి నిర్మాణాల కోసం అధికారులతో పర్మిషన్లు తీసుకొని విచ్చలవిడిగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ఇసుకకు రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు విక్రయిస్తూ డబ్బులు గడిస్తున్నారు. బిక్కేరు వాగులో వ్యవసాయ బోర్ల పక్కనే ఇసుకను తీస్తుండటంతో బోర్లన్నీ వట్టి పోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఇసుకకు పర్మిషన్ ఇవ్వకుండా చూడాలని అధికారులను కోరుతున్నారు. పోలీసులకు సమాచారం ఇచ్చినా తూతూ మంత్రంగా కేసులు నమోదు చేసి విడిచిపెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రజలు సహకరించాలి

అర్వపల్లి : గృహజ్యోతి పథకం అమలులో భాగంగా ప్రతి ఇంటికి వచ్చే విద్యుత్ సిబ్బందికి వినియోగదారులు సహకరించి వివరాలను అందించాలని విద్యుత్‌శాఖ ఏఈ వాస శ్రీకాంత్ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వినియోగదారులు సెల్‌నంబర్‌తో పాటు ఆధార్‌కార్డు, రేషన్ కార్డు నంబర్లను విద్యుత్ సర్వీస్‌కు అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఇలా చేస్తేనే ప్రభుత్వం గృహజ్యోతి పథకం ద్వారా అందించే 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు అర్హులని తెలిపారు.

వెంచర్ల పరిశీలన

తిరుమలగిరి : మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న వెంచర్లలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణాలు చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్ కోరారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని వెంచర్లను టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. మున్సిపల్ యాక్ట్ ప్రకారం రోడ్లు, డ్రెయినేజీలు, ఎలక్ట్రిసిటీ పూర్తి చేయని యజమానులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



లే అవుట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

నేడు బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

నాగారం : తుంగతుర్తిలోని సిరి ఫంక్షన్‌హాల్‌లో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అధ్యక్షతన బుధవారం జరిగే నియోజకవర్గస్థాయి భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిలు హాజరవుతారని తెలిపారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు గుండగాని అంబయ్యగౌడ్, యానాల రాంరెడ్డి, దోమల బాలమల్లు, చిల్లర చంద్రమౌళి, పాదిల రమేష్, కూరం వెంకన్న, తీగుళ్ల యాదగిరి, నాయకులు, తదితరులు ఉన్నారు.

అర్వపల్లి : తుంగతుర్తిలో బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని వైస్ ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్ కోరారు. సమావేశం విజయవంతానికై మంగళవారం తిమ్మాపురం గ్రామంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కందుల దశరథ రామారావు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యసిబ్బందికి అవగాహన

అర్వపల్లి : ఈ నెల 12వ తేదీన నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాజిరెడ్డిగూడెం మండల వైద్యాధికారి డాక్టర్ సీహెచ్.మణిదీప్ కోరారు. నులి పురుగుల నివారణ కార్యక్రమంపై మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి మాట్లాడారు. 1 నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలకు తప్పకుండా నులి పురుగుల మాత్రలు వేయాలని సూచించారు. అలాగే ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు తొమ్మిది నెలల నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు విటమిన్ 'ఏ' ద్రావణాన్ని తాపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ చరణ్, ఎంఎల్‌హెచ్‌పీలు, వైద్యసిబ్బంది, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోదాడకు చేరుకున్న విగ్రహాలు

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలో మార్చి 20న శ్రీకోదండరామస్వామి దేవాలయ పునర్నిర్మాణం సందర్భంగా దేవతామూర్తుల విగ్రహాలు మంగళవారం సాయంత్రం కోదాడకు చేరుకున్నాయి. సీతారామ, లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి, వేంకటేశ్వరస్వామి, సింహవాహనం తదితర విగ్రహాలను స్థానిక శ్రీరంగాపురం ఆంజనేయస్వామి దేవాలయం నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చారు. పట్టణ ప్రధాన రహదారి గుండా నాగుబండి నగర్‌లోని విష్ణురామ్ థియేటర్‌కు చేర్చి భద్రపరిచారు. విగ్రహాలకు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు నాగుబండి రంగా, రంగనాథ్, విగ్రహ ప్రతిష్ఠ కమిటీ సభ్యులు నారాయణరావు, సత్యనారాయణ, శ్రీధర్, చెన్న కేశవరావు, ప్రసాద్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



రాముడి విగ్రహానికి జలావాసం చేస్తున్న భక్తులు